# CLCI BIBLE COLLEGE

Christianpet - NIDUBROLU

## ఆదివారపు బడి(సండే స్కూలు)Instructions to Sunday School and VBS

1. సండే స్కూలు టీచరు ముందుగా పిల్లలను క్రమములో కూర్చోబెట్టవలెను.

2. క్రమశిక్షణ విషయంలో వారికి ఆసక్తి ఉండేలా ప్రేరేపించవలెను.

3. పిల్లలకు ప్రార్థనమీద అసక్తి కలిగించి, ప్రార్థన చేయుట నేర్పవలెను.

4. కాపరి మొదట చిన్న ప్రార్థన చేయవలెను.

5. పాటలు 15 నిమిషములు చేయవలెను.

6. క్రొత్త పాట, క్రొత్త వాక్యము, క్రొత్త నాట్యము నేర్పుటకు 5 నుండి 15 నిమిషాలు కేటాయించవలెను.

7. సండె స్కూలుకు రాలేకపోయిన పిల్లల గురించి, జబ్బు పడిన వారిగురించి, స్కూలు పరీక్షలో పాసైనా లేదా ఫెయిల్ అయిన వారిగురించి, ఊరికి వెళ్ళిన వారిగురించి, ఊరునుండి క్షేమముగా తిరిగి వచ్చినవారి గురించి, పేరు పేరున ఒకటి లేదా రెండు మాటలలో దేవుని స్తుతించి ప్రార్థన చేయుట పెద్ద పిల్లలకు నేర్పవలెను.

8. పిల్లల కుటుంబములలో జరిగిన సంగతులను గురించి ముందుగా తెలుసుకొని, వారి ప్రార్థనావసరతలు గమనించి, వారి వారి కుటుంబములను గురించి మరియు ఆ సంగతులను గురించి క్లుప్తంగా ప్రార్థించవలెను.

9. ఎవరికైనా జన్మదినమైనచో ముందుగా తెలుసుకొని, వారిగురించి "బర్త్ డే సాంగ్" పాడించి పిల్లలందరిచేత శుభాకాంక్షలు తెలుపునట్లు చేయవలెను.

10. పెద్ద పిల్లలు పరిస్థితులవలన సరిగా రాక పోయినచో టీచర్ వారిని గమనించి వారితో మాట్లాడి వీలైతే వారి పెద్దవారిని ప్రోత్సహించి పిల్లలను పంపించునట్లు చేసి వారి గురించి ప్రార్థించవలెను.

11. ప్రత్యేకమైన కథలకొరకు, అంశములకొరకు వెదకి మంచి జీవిత సాక్ష్యములను ఎంచుకొని పిల్లలకు చెప్పవలెను.

12. సండే స్కూలు తరచుగా పటములను, బైబిలు దృశ్యములను ఉపయోగించనట్లయినచో పిల్లలో జ్ఞాపకశక్తి అభివృద్ధి జరుగగలదు.

13. పిల్లలో బైబిల్ జ్ఞానమందు ఆసక్తి కలిగించుటకు అపుడప్పుడు "క్విజ్" కార్యక్రమాలను నిర్వహించు చుండవలెను.

14. బాగుగా పాటలు పాడేవారిని, సంగీత వాయిద్యములను బాగుగా వాయించువారిని ప్రోత్సహించి ప్రతి వారికి అవకాశము ఇవ్వవలెను.

15. పాడువారికి, వాయిద్యములను వాయించువారికి మరియు రెగ్యులర్‌గా వచ్చు పిల్లలకు పండుగలకు గాని లేదా ప్రత్యేక సందర్భములలో గాని సంఘకాపరిచేత గాని లేదా సంఘనాయకులచేత గాని సర్టిఫికెట్స్ ఇప్పించవలెను.

16. సండే స్కూలు నిర్వహణకు ఏమైనా ఆర్థికలోటు ఏర్పడినట్లయినచో సంఘకాపరినిగాని లేదా సంఘ అధ్యక్షునిగాని లేదా సంఘనాయుకులను గాని అడిగి సాధ్యమైనంతవరకు ఆలోటు తీర్చవలెను.

17. సండే స్కూలు పిల్లలందరిని తరువాత జరుగు సంఘ ఆరాధన కార్యక్రమమునకు తప్పకుండ హాజరు అగునట్లు ఆహ్వానించి వారిచేత ఆరాధన చివరలో గాని లేదా ఆరాధనకు ముందుగా గాని 10 లేదా 15 నిముషములు ఏదైనా ఒక ప్రత్యేక కార్యక్రమము ఇప్పించినట్లయిన అది సంఘమునకు ఎంతో ప్రోత్సాహకరముగా ఉండి పిల్లలో ధైర్యము అభివృద్ధి చెందగలదు.

18. సండే స్కూలు ముంగించబోవు ముందు తప్పనిసరిగా హాజరు తీసుకొనవలెను.

19. పెద్ద పిల్లలకు బైబిల్ జ్ఞానము అభివృద్ధి చెందు నిమిత్తము కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలలో వారికి కూడా అవకాశము ఇవ్వవలెను. ఉదాహరణ: ''క్విజ్'' నిర్వహించుట, కంఠత వాక్యములను అప్పచెప్పించుకొనుట, పిల్లలను క్రమములో ఉంచుట, వీలైతే వారిచేత వాక్యము చెప్పించుట మొదలగునవి చేయించిన యెడల వారిలో నాయకత్వపు లక్షణములు అభివృద్ధి చెందగలవు.

20. పిల్లలచేత దేవునికి కానుక (అర్పణ) చెల్లించుట తప్పని సరిగా నేర్పించవలెను. వారు ఎంత కానుక ఇస్తే దేవుడు అంతగా వారిని ఆశీర్వదించగలడని వారికి నేర్పించవలెను.

21. సండే స్కూలు కానుకల రిజిష్టరు మరియు హాజరు పట్టిక సక్రమముగా నిర్వహించి నిధులు ఎక్కువగా చేరినట్లయినచో అనుమతి తీసుకొని సంస్థ క్రింద ఉన్న ఇతర బీద సంఘముల సండే స్కూలునకు పంపించవలెను.

22. కానుక నిమిత్తము ఎటువంటి పరిస్థితులలో పిల్లలను వత్తిడి చేయరాదు. ఆవిధముగా చేసినచో వారు సిగ్గుపడి మానివేయుటకు ఎంతో అవకాశముగలదు.

23. ఆత్మనూన్యతా భావముగల పిల్లలనిమిత్తము ప్రత్యేక శ్రద్ధ కనపరచి వారిని ప్రోత్సహించవలెను.

24. టీచరు పిల్లల మనస్సును చూరగొనుటకు ప్రయత్నించి వారిని భయము నుండి దూరపరచి వారిని స్నేహితులను చూచినట్లుగా ప్రవర్తించవలెను.

25. టీచరు పిల్లలు చెప్పునది ఓపికతో వినవలెను.

26. టీచరు పిల్లలను బాహాటముగా ఖండించరాదు. ప్రతి విషయమును వారికి వివరించి తప్పులను సవరించి వారిని వీలైనంతవరకు మెచ్చుకొనుటకు ప్రయత్నించవలెను.

27. టీచరు ఆహ్లాదకరమైన మాటలతో, సంతోషకరమైన వాతావరణమును కలిగించి బడిని జరిగించవలెను. భయము, కోపము కలిగించే మాటలు మాటలాడరాదు.

28. చదవగలిగిన పిల్లలకు కనీసం క్రొత్తనిబంధనలు అందునట్లు సంఘనాయకులతో సంప్రదించి వీలైతే పెద్ద పిల్లలకు పరిశుద్ధ గ్రంధములు అందునట్లు చూడవలెను.

29. పిల్లలందరు కూడా శుభ్రముగా ఉండి సాధ్యమైనంత వరకు మంచి ఉతికిన దుస్తులు వేసుకొని వచ్చునట్లు ప్రతి ఒక్కరిని గమనించి వారిని ప్రోత్సహించవలెను.

30. సంఘస్తులందరు వారి వారి పిల్లలను తప్పని సరిగా ఆదివారపు బడికి పంపునట్లు సంఘకాపరి ద్వారా ఆరాధనలో హెచ్చరించ వలెను. తల్లి తండ్రులకు ఏమైనా ఆటకంములు ఉన్నచో కాపరి సహాయముతో ఇళ్ళ దర్శనములో వాటిని తెలుసుకొని పరిష్కరించుట మంచిది.

31. టీచరు విరామసమయములో పిల్లల తల్లి తండ్రులను దర్శించి వారితో పిల్లల యొక్క అభివృద్ధిని గురించి ముచ్చటించి వారి సహకారము పొందవలెను.

32. పిల్లలు దేవుని కొరకు ఏదైనా ఇష్టమైన కార్యక్రమము చేయునప్పుడు టీచరు వారిని ప్రోత్సహించవలెను.

33. మరి ముఖ్యముగా వయస్సులో ఉన్న పిల్లల విషయములో మరింత శ్రద్ధ వహించి వారి ఆత్మీయ విషయములలో మరింత ప్రోత్సాహమును ఇచ్చి వారి తల్లి తండ్రులతో కూడా తరచు మాట్లాడి వారికి సంతోషము కలిగించవలెను.

34. క్రిష్టమస్‌కుగాని, ఈష్టర్‌కుగాని ఏమైనా నాటికలను పిల్లలచేత ప్రత్యేక ప్రదర్శనలను ఇప్పించవలెను.

35. అనివార్య కారణముల వలన సండే స్కూలు టీచరు రాలేక పోయినట్లనచో సంఘకాపరికి తెలియజేసి పెద్దపిల్లలతో గాని, తోటి సంఘస్తులతో గాని సండే స్కూలు జరుగునట్లుగా చూడవలెను.

36. సండేస్కూలు ముగించబోవు ముందు పిల్లలకు ఏవైనా స్వీట్స్‌గాని బిస్కట్లుగాని సంఘఆర్థిక పరిస్థితికి తగినట్లుగా ఏర్పాటు చేయవలెను.

37. టీచరుకు అనివార్యకారణములవలన సండే స్కూలు క్రమముగా నిర్వహించలేక పోయినట్లయిన కాపరికి తెలియజేసినట్లయిన కాపరి తోటి సంఘస్తులలో ఎవరికి ఆసక్తి ఉన్నదో గమనించి వారికి "టీచరు" బాధ్యతను అప్పగించుటకు వీలు కలుగును.

38. అపుడప్పుడు బైబిల్ బొమ్మలకు రంగులు వేయించుట, డ్రాయింగ్ పోటీలను నిర్వహించుట, పాటలపోటీలు పెట్టించుట, బైబిల్ కథలను చెప్పించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించినచో సంవత్సరమునకు ఒకసారి నిర్వహించు వెకేషన్ బైబిల్ స్కూలునందు వారు ఉత్సాహముతో పాల్గొనగలరు.

39. పెద్ద పిల్లలకు క్రొత్తపాటలను రచించుటకును, పాడుటకును, వాయిద్యములను నేర్చుకొనుటకును ప్రోత్సహించి, వారిలో సృజనాత్మకతను పెంపొందించుటకు ప్రయత్నించవలెను.

40. సంఘములో అందరు కలసి పిల్లల ఎడల ఆసక్తి కలిగి సంఘము తరపున సంవత్సరమునకు ఒకసారి వి.బి.యస్ జరుపవలెను. ఈ వి.బి.యస్ లో 5 నుండి 7 రోజులపాటు శిక్షణ ఇవ్వవలెను. ఈ శిక్షణ నిమిత్తము టీచరు తోటి సంఘస్తుల సహకారము తీసుకొనవలెను. ఈశిక్షణ పిల్లలకు మరియు సంఘమునకు మంచి ప్రోత్సాహకరము. అయితే శ్రమకు తగిన ఫలితము ఆశించవలెనంటే పిల్లల వయస్సును గుర్తించి వారిని తరగతులుగా విభజించి శిక్షణ ఇచ్చుట మంచిది. అనగా ప్రైమరి నుండి 5 తరగతులవరకు, 6 నుండి 12 తరగతుల వరకు విభజించుట మంచిది.

ముఖ్య గమనిక: సంఘ భవిష్యత్తు మరియు అభివృద్ధి పిల్లల మీద ఆధారపడిఉన్నది కనుక ఎటువంటి పరిస్థితులలోను సండే స్కూలును నిర్లక్ష్య పరచరాదు.

"బాలుడు నడువవలసిన త్రోవను నేర్పుము, వాడు పెద్దవాడైన తరువాత దాని నుండి తొలగిపోడు."(సామెతలు 22:6 Proverbs)

------by Rev. Jyothi Benjamin